అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వాం తామరమందునే వాడండి!

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
60 సంవత్సరములుగా పేరొందినది!

THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS సంపుటం 43. సంచిక 158 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 8-9-1956 Reg. No.M 5745 10 పేజీలు 2 అణాలు

ప్రణాళిక ను వ్రతదీక్షతో సాధించాలిగానీ ధనంతో కాదు

సమస్యలకు అనుభవాలే పరిష్కార సూచకాలు

చీనాలోలాగా విమర్శను అణచే ఉద్దేశంలేదని నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 7: ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అనేది గాఢవిశ్వాసంతో తలపెట్టిన దృఢవ్రతం వంటిది. ఈ ప్రణాళిక భవితవ్యం ఏ రీతిగా ఉంటుందనే విషయంలో నాకెలాటి భయసంకోచాలూ లేవు, అని ప్రధాని శ్రీ నెహ్రూ రాజ్యసభలో ప్రణాళికపై చర్చను ముగింప చేస్తూ అన్నారు.

"ఎవరైనానేమి ఈ కర్తవ్య నిర్వహణలో అడ్డువడి, నిరుత్సాహం, భయసంకోచాలు, వ్యాపింపచేసినట్లయితే, వారు ప్రధానాశయాలనే భగ్నపరుస్తున్నారని గ్రహించాలి అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఒట్లు దాచుకోకుండా, కాస్త బుర ఉపయోగించి కృషి చేసినట్లయితే, అధికవ్యయం, ధనం అవసరం లేకుండానే ఆహారసామగ్రిని నూటికి 30 వంతులుకానీ, అంతకు హెచ్చుకానీ పెంచవచ్చునని తమ దృఢవిశ్వాసంఅని శ్రీ నెహ్రూ నొక్కిచెప్పారు.

ఈ ప్రణాళికలో ఇదే ఖరారు అనుకోకూడదన్నారు. సూయజ్ సమస్య వంటి పరిణామాలేవైనా వస్తే ప్రణాళిక సూచక తప్పనిసరి అవుతుంది

అయితే అటువంటి అవాంతరాలు సంభవించినప్పుడే ఆళించాలి. మన పనులు మన యంత్ర పరికరాలు అందకపోతే పని సాగదని మాత్రమే చెప్పువ్రాశారన్నారు. అప్పుడు ప్రణాళికను మార్చుకోవలసివస్తుంది. ప్రత్యేక పర్యాలు తీసుకోవలసి వస్తుంది.

దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ వ్యవసాయ శాఖ అంత ముఖ్యమైనది కాదను కుంటున్నారు. కాని వ్యవసాయమే అతి ప్రధానమని శ్రీ నెహ్రూ అన్నారు.

మన సంపద ముఖ్యంగా వ్యవసాయంపైనే ఆధారపడి వుంటుంది. అంతేగాదు, మన పరిశ్రమ. మన సుఖసౌభాగ్యాలు వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నాయి.

సహకార సంఘాలు

వ్యవసాయం అభివృద్ధిలో అతి ముఖ్యమైనవి సహకార సంఘాలు.

"మనం సహకార సంఘాలను పెంపొందించక పోతే, మన రైతులపాలాలు చీలిక పేలిక లైపోతమేమవు" అని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

అంబర్ చర్కా

దేశం అభివృద్ధిలో అంబర్ చర్కా విస్మరించకుండా తోడ్పడుతుంది, తోడ్పడాలి అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇతరత్రా వస్త్ర ఉత్పత్తికి ఆటంకం పెట్టాలని శ్రీ నెహ్రూ ఉద్దేశం కాదు. ఏదో ప్రత్యేక కారణం ఉంటే తప్ప పాతిపద్ధతులనే ఎవరూ అంటి పెట్టుకుని ఉండరు. మానవజాతి అభ్యున్నతి అంతా ఉన్నతి సాంకేతికాభివృద్ధిపై ఆధారపడి ఉంది. కొన్ని కొన్ని సమయాలలో అల్ప సాంకేతిక విధానాలు పనికిరావచ్చు.

అమెరికా నుంచి ఆహారధాన్యాలను మన రూపాయల చెల్లింపుకీ, దీర్ఘకాలిక పరపతిపైనా తెచ్చుకోడానికి ఇటీవల జరిగిన భారత అమెరికా ఒప్పందాన్ని శ్రీ నెహ్రూ ప్రశంసించారు.

యంత్రాలూ మొదలైనవాని రూపంలో ఆ సేకం రష్యానుంచీ వస్తున్నాయి వాటికికూడా మన రూపాయి ద్రవ్యంలోనే చెల్లిస్తాం. ఇది భారతదేశానికి ఎంతో లాభకరమైంది.

చీనాతో పోలిక

చీనాలోనూ భారతదేశంలోనూ వాతావరణంలో ప్రధాన వ్యత్యాసాలు కొన్ని ఉన్నాయని శ్రీ నెహ్రూ అన్నారు.

ఎవరైనా చీనావెళ్లి చూసివటయితే, అక్కడ దేశంలో అమితోత్సాహంతో అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు కనపడుతుంది. ప్రజలు పయోగా విశేష కృషి చేస్తున్నారు. అయితే ఆదేశంలో అక్కడ జరుగుతున్న పనిపట్ల ఒక్కరు కూడా విమర్శించడానికి అవకాశం లేదు.

మనదేశంలో ఇక్కడ ఎవరినీ వారి అభిప్రాయాలు ప్రకటించకుండా అణిచివెయ్యడం మన అభిరుచి కాదు. మన వ్యవస్థ, మన దృక్పథం భిన్నమైనవి. అయినా దేశంలో ఆ ఉత్సాహం రేకెత్తించడం ఎంతో ప్రయోజనకరం, ఇటువంటి కర్తవ్యనిర్వహణలో ఎంతో అవసరం.

ఎన్నడూ ఎవరూ ఇంతగా సంప్రదించ లేదు

ఈ ప్రణాళికను తయారుచేసే సందర్భంలో ఎన్నడూ ఎవ్వరూ చెయ్యనంతటి విశేష చర్చ, సమాలోచనలు జరిపాం అని శ్రీ నెహ్రూ అన్నారు. మన దేశంలో అనేక తిరోహిత మనుష్యులను నిపుణులను కూడా మనం సంప్రదించాం.

కాని చిత్రం ఏమిటంటే విదేశాల నుంచి వచ్చిన నిపుణులు, మన ప్రణాళికను మనమే తయారు చేసుకోవాలి కాని, ఇతరుల ప్రణాళికలను అనుకరిందరాదని సలహా ఇచ్చారు.

ఇతరుల అనుభవాలనుబట్టి మనం నేర్చుకోడగినది ఉండవచ్చు. నిజమే. కాని మన సమస్యలు మనవే, మన అనుభవం మనకే. మన సమస్యల పరిష్కారానికి మనమే సాధనాలు చూసుకోవాలని వారు చెప్పారు.

అందువల్ల ఈ ప్రణాళిక నిపేక్షకను ప్రజల ముందు పెట్టారు.

ఆ ప్రణాళికపై సంతకాలు జరిగిన మరుక్షణంలో కొత్త కొత్త అవకాశాలు, మార్గాలు, కొత్త ఆటంకాలు, చిక్కులు ఎదురైనాయి.

ప్రణాళికలో నిర్వచించిన ఆశయం సాధించడంలో అస్పష్టమైనవి సంశోధన్పదమైనవి అనేకఅంశాలున్నాయి ఎవరూ ఏ విషయంలో నమ్మకంగా ఇది ఇదేనని చెప్పలేరు.

అన్నీగనుని చేసి చివరికి ఈ ప్రణా

(4వ పేజీ 8వ కాలం చూడుడు

'హిందూ ఆస్తుల దోపిడిలో జోక్యంలేని ఒక్కముస్లిం నాయకునిచూపమన్నాను'

లీగులో చేరమని మహమ్మదాలీజిన్నా పంపిన ఆహ్వానానికి గఫార్ ఖాన్ ఇచ్చిన ప్రత్యుత్తరం

లాహోరు, సెప్టెంబరు 7: పాకిస్తాన్‌లో హిందువులు విడచిపెట్టిన కోట్లాదిరూపాయల విలువ చేసే ఆస్తులదోపిడీలో జోక్యంలేని ఒక్క ముఖ్యమైన ముస్లింనాయకుని చూపమని శ్రీ జిన్నాను కోరానని, ముస్లింలీగుపక్షంలో చేరమని కాయిదే ఆజం పంపిన ఆహ్వానాన్ని నిరాకరించానని, పాకిస్తాన్ సార్వభౌమాధికారాలకు భంగం లేకుండా ప్రత్యేక పక్తూనిస్తాన్‌ను ఏర్పరచమని కోరుతున్నానని పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టులో నిన్న ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ తెలియజేశారు.

పెషావర్, మర్దాన్ జిలాలలో చేసిన మూడు ఉపన్యాసాలు ఉత్తేజకాన్ని కలిగించేవిగా ఉన్నాయని ప్రభుత్వం శ్రీ గఫార్ ఖాన్‌ను నిర్బంధంలో ఉంచింది. హైకోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో చేసిన ఉపన్యాస వ్రాతప్రతిని ఈయన న్యాయాధిపతికి అందజేశారు. యీ వ్రాతప్రతి తొమ్మిది పేజీలు ఉంది.

పాకిస్తాన్ నిర్మాణానికి తాను ఎప్పుడూ వ్యతిరేకిని కానంటూ ఆయన ఇలా చెప్పారు:

"ఏతే, నేను ఆశించిన పాకిస్తానూ, ఇప్పటి పాకిస్తానూ కొద్దిగా తేడా ఉంది. వాస్తవాంతం ప్రకారం పంజాబ్, బెంగాల్ రాష్ట్రాల విభజనకు అవకాశం ఉండదు ముస్లిం ప్రజలకేమున్ని. ఆళించే ముస్లిం నాయకులు పాకిస్తాన్ నిర్మాణాన్ని వ్యాపియపూర్వకంగా కోరినడంలో నాకు ఎంతమాత్రం విశ్వాసంలేదు. వారిలో చాలామంది బ్రిటిషు ప్రభుత్వం ఇచ్చేటకు అనుగుణంగా ప్రవర్తించే వారిలాగే తోచింది. పాకిస్తాన్, ఇస్లాం పేర్లతో ప్రజలను మోసగించాలని వారు చూశారు స్వప్రయోజనాలు సాధించుకొనడానికి వారు పాకిస్తాన్ నిర్మాణం కావాలన్నారు. ఎలాగైతేనేం మాట నెగ్గించుకొన్నారు."

హిందూ ముస్లిం విభేదాల ఆర్థిక మైనవే

"హిందువులకు, ముస్లింలకు ముఖ్యమైన విభేదాలు మత సంబంధమైనవి కావు, ఆర్థికపరంగా ఉద్భవమైనవే కాని విశ్వాసం మొదట బ్రిటిషు ప్రభుత్వాన్ని వెడలగొట్టి, దేశంలో జాతీయప్రభుత్వం ఏర్పడినట్లయితే, భాగ్యరేఖలు మారిపడడంతో పరిస్థితులుమారి, పరస్పర సంబంధాలు అభివృద్ధి కావలవని భావించాను. అప్పటికికూడా మనకు సంతృప్తికరంగా పరిస్థితులు అభివృద్ధి చెందకపోతే, భారతదేశంతో మనం తెగతెంపులు నేపికోవచ్చు. ఎంగుచేత పంచే కేంద్రంతో విడిపోవడానికి రాష్ట్రాలకు హక్కు ఉందన్న, సూత్రానికి కాంగ్రెసు ఆమోదించింది. ఇలా కొన్ని రాష్ట్రాలు విడిపోయి, సర్వస్వతంత్ర రాజ్యాంగా రూపొందవచ్చు."

కాంగ్రెసులో ఎందుకు చేరామంటే...

ఖుదైఖిద్మత్ ఉద్యమం లోనివారంతా కాంగ్రెసులో చేరడానికి కలకారణాలను వివరిస్తూ, శ్రీ గఫార్ ఖాన్ ఇలా అన్నారు: "బ్రిటిషువారితో ఒంటరిగా పోరాడడానికి మాకు శక్తి లేదు. మాకు మరొకరి సహాయం కావాలి ముస్లింలీగు పక్షమూ, ముస్లిం నాయకులూ సహాయం చేయడానికి నిరాకరిస్తే, కాంగ్రెసుతో కలియడం తప్ప మాకు వేరుమార్గం ఏమీ తోచలేదు. సరిహద్దు రాష్ట్రంలో మేకే అంతా ముస్లింలమే. మాకు, హిందువులకు ఎలాంటి విభేదాలు లేవు పైగా మేం చెప్పే ఏ మాటనైనా కాంగ్రెసు అంగీకరించింది. వారికి మా విషయం నిశితీకరించడంలో ఎలాంటి ప్రయత్నమూ చేయనక్కర లేకపోయింది అసలు మా అభిప్రాయాలకు వ్యతిరేకభావాన్ని కాంగ్రెసులో

(1వ పేజీ 5వ కాలం తరువాయి)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

15గురు న్యాయమూర్తులు

హైదరాబాదు, సెప్టెంబరు 7: ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుకు 15 మంది న్యాయమూర్తులు ఉండాలని నిర్ణయం జరిగినా, ప్రారంభ దశలో 12 మంది మాత్రమే ఉంటారని తెలుస్తున్నది. ప్రధానన్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు.

మిగిలిన న్యాయమూర్తులు: శ్రీ యుతులు చంద్రారెడ్డి, సత్యనారాయణ రాజు, ఉమామహేశ్వరం, భీమ శంకరం, విశ్వనాథశాస్త్రి, పింగళి జగన్మోహనరెడ్డి, కుమరయ్య, రాయ్ మనోహర ప్రసాద్, అన్సారీ, ఖమ్రుద్దీన్, శ్రీనివాసాచారి. స్వ. వి.

ప్రాచ్యభాషా పరీక్షలు

ఇంటర్, బి. ఏ. లతో సమానం

హైదరాబాదు, సెప్టెం 6: విద్యాశాఖచే భాషను బోధించే ఉపాధ్యాయులుగా నియమించడానికి ఉపాధ్యాయ విశ్వ విద్యాలయంలో ఇచ్చే ప్రాచ్యభాషా డిప్లమాను ఇంటర్మీడియేటు తోనూ, బి. ఏ. తోనూ సమానంగా పరిగణిస్తూ రాజప్రముఖ్ ఉత్తరువు చేశారు.

పాక్ మంత్రిమండలిలో లీగు సభ్యుడు ఒక్కడే!

రిపబ్లికన్ పక్షంలో ఇద్దరు మంత్రుల చేరిక

కరాచీ, సెప్టెంబరు 7: పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులు ముస్లింలీగు పక్షానికి రాజీనామా ఇచ్చి, రిపబ్లికన్ పక్షంతో చేరడంతో కేంద్ర శాసనసభలో ముస్లింలీగు సభ్యులు ఇద్దరు మిగిలారు. ముస్లింలీగు పేరుతో మంత్రివర్గంలో ఉన్నది ఒక్క ప్రధాని మహమ్మదాలీ మాత్రమే.

పాకిస్తాన్ ప్రభుత్వంలోని మంత్రులు శ్రీ యం. ఆర్. కయానీ, సర్దార్ అమీర్ ఆజంఖాన్ ముస్లింలీగుపక్షానికి రాజీనామా ఇచ్చి, రిపబ్లికన్ పక్షంలో చేరారు. ముస్లింలీగు నవ్వులపాలైపోయిందనీ, ఇందువల్ల రిపబ్లికన్ పక్షంలో చేరామనీ ఈ మంత్రులు సంయుక్తంగా ప్రకటన చేశారు.

పాకిస్తాన్ కేంద్ర శాసనసభలో మొత్తం 77 మంది సభ్యులు ఉన్నారు. ఈ ఇద్దరు మంత్రులూ రాజీనామా ఇచ్చినందువల్ల ఈ శాసనసభలో ముస్లింలీగు సభ్యులుగా ఇక ఇద్దరు మిగిలారు ప్రధాని మహమ్మదాలీ, మాజీ వాణిజ్య శాఖామంత్రి శ్రీ ఫజ్లుల్ రహమాన్ మాత్రం ముస్లింలీగు సభ్యులు. తక్కిన లీగుసభ్యులంతా రిపబ్లికన్ పక్షంలో చేరిపోయినవారే. శ్రీ మహమ్మదాలీపై క్రమశిక్షణ చర్య తీసికోవాలని ఈ ముస్లింలీగు అధిష్ఠానవర్గం తీర్మానించింది. కాని లీగు సభ్యత్వానికి ప్రధాన మంత్రే రాజీనామా ఈయవచ్చునని భావిస్తున్నారు. ఈ పరిస్థితిని చర్చించడానికి లీగు కార్యవర్గం సోమవారం నాడు సమావేశం అవుతోంది.

పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రి ఖాన్‌సాహెబ్ రిపబ్లికన్ పక్షాన్ని పెలకొల్పినప్పుడు, ఆయన మంత్రివర్గాన్ని సమర్థించడానికి ముస్లింలీగు మాట యిచ్చిందనీ, అదేరీతిని శ్రీ మహమ్మదాలీ ఒక బహిరంగ ప్రకటన చేశారనీ, కాని తరువాత ముస్లింలీగుపక్షం మాట తప్పి, రిపబ్లికన్ పక్షానికి మద్దతును రద్దు చేసిందనీ రాజీనామా ఇచ్చిన మంత్రులు ప్రకటించారు.

యునైటెడ్ ఫ్రంట్, ముస్లింలీగు పక్షాల సంయుక్త సమావేశానికి లీగు సభ్యులు హాజరు కాకపోయినా, ప్రధానిని తిక్కిన పక్షాలన్నీ సమర్థించి ఆయనపై విశ్వాసం ప్రకటించాయన్న విషయం పాఠకులకు తెలిసినదే.

తాజ్ మహల్ యక్షగానం

అంతర్జాతీయ ఉత్సవాల్లో భారతీయ ప్రదర్శనం

ఎడెన్‌బరో, సెప్టెంబర్ 6: ప్రఖ్యాత భారత నాట్యకారుడు శ్రీ రాంగోపాల్ అంతర్జాతీయ ఉత్సవాలలో ప్రదర్శించిన "తాజ్ మహల్ నృత్య నాటిక" యిక్కడి ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది.

శ్రీ రాం గోపాల్ బృందం యీ నాటికను లండన్‌లో కూడా ప్రదర్శిస్తారు.

బ్రిటన్‌లో భారత హైకమీషనర్ శ్రీ మతి విజయలక్ష్మి కూడా యీ ఉత్సవాలకు వచ్చారు.

ఈ యక్షగానాన్ని భారతదేశంలో కూడా ప్రదర్శించ గోరుతున్నానని, అయితే అక్కడ సమస్త హంగులు గల ప్రదర్శనశాలలు లేవని శ్రీ రాం గోపాల్, చెప్పారు.

నీగ్రో విద్యార్థులకు సైనిక రక్షణ

అమెరికాలో శ్వేత జాతుల దౌర్జన్యాలు

స్టర్లిన్, సెప్టెంబరు 6: ఈ నగరంలోని శ్వేతజాతులవారి పాఠశాలలో కొత్తగా చేర్చుకున్న తొమ్మిదిమంది నీగ్రో విద్యార్థులను ఇవాళ సైనికులు పోలీసులు కలిసి తుపాకులు, కత్తులు, మరతుపాకులు ఎక్కుపెట్టి 500 మంది శ్వేత జాతి గుంపులమధ్య నుంచి దారిచేసి పాఠశాలలోకి చేర్చవలసివచ్చింది.

ఉదయం పాఠశాల తెరిచేముందు నించే నీగ్రో విద్యార్థుల్ని పాఠశాలలో అడుగు పెట్టకుండా చెయ్యాలనే ఉద్దేశంతో పాఠశాలముందు గుంపులు గుంపులుగా తెలవాడు చేశారు. ఈ గుంపులు నీగ్రో విద్యార్థుల గృహాలనుంచి బాలురు తీర్చి పాఠశాల వరకు నిలబడి అరుపులు కేకలతో మాపల గొట్టాలని చూశారు. కొందరు కొట్టాలని చూశారు. దౌర్జన్యం జరగకుండా నివారించడానికి పోలీసులు సైనికులు విశేషశ్రమ పడవలసి వచ్చింది.

విద్యార్థులను పాఠశాలలో ప్రవేశపెట్టిన తరువాత సైనికులు పాఠశాల ఆవరణచుట్టూ తుపాకులు చేతిపట్టి కాపలా చేశారు. తరువాత టాంకులను కూడా తెచ్చి వీధుల్లో నిలిపారు.

అనేకమంది శ్వేతజాతి విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి నిరాకరించారు.

పిల్లల బుద్ధి, పెద్దల శరం

కొందరు విద్యార్థులు మూకల అరుపులకు భయపడకుండా పాఠశాలకు వెళ్లారు. వారి తల్లిదండ్రులు కొందరు లోపలికి వెళ్ళి తమ పిల్లలను ఇళ్లకు తీసుకుపోయారు.

ఒకతల్లి కిటికీవద్దకు వెళ్ళి పాఠశాలలో ఉన్న తనపిల్లలను పచ్చయ్యమని బిగ్గరగా పిలిచింది, "పేం రాం శాసనం శాసనమే" అని కొందరు పిల్లలు అరవడం పైకి వినపడింది.

పాఠశాల చుట్టూ గుంపులు గుంటనీపు, అరిచి అరిచి వెళ్లి పోయారు.

క్లింటన్ నగరంలో నీగ్రో విద్యార్థులు చేరిన పాఠశాలలోకి రోజురోజూ శ్వేతజాతి విద్యార్థులు ఎక్కువే వెళుతున్నారు. మొత్తం 800 మందిలో ఇవాళ 881 మంది హాజరైనారు. మొన్నటిలాగే నీగ్రో విద్యార్థులతో ఎవ్వరూ కలవటైనా లేదు, పలకరించా లేదు.

ఆయుర్వేదౌషధములు
ప్రశస్తమైనవి, నమ్మకమైనవి
తయారుచేయుసంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు
ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి జిల్లా
మద్రాసు ఏజెన్సీ: 2, రతన్ బజారు, మద్రాసు-3.
ఆంధ్ర దేశమందలి ముఖ్యపట్టణములలో బ్రాంచీలు, ఏజెన్సీలు గలవు.

విశాఖపట్నం, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, మద్రాసు, హైదరాబాదు, నీలంపు పసుపరించి రాగి

కవిరాజ్ పండిత ఉద్గాద త్తి కర్మ వైద్య వాదప్రవీణ ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కవి పెట్టిన దాక్ట ఇండియా లో వి ముఖ్య నగరాలకు ప్రతివారం విక్రయిస్తారు

* విశాఖపట్నం *

ప్రతివారం 10 మా॥ 8 నుండి సా॥ 7 30 వరకు గ్రీన్ లాండ్సు హోటలు ఫోన్ : 682

1 * రాజమండ్రి *

ప్రతివారం 11-వ తేదీ (ఉ॥7 30 నుండి సా॥ 4వరకు) శాంతి నివాస్ హోటల్ :22 A

* విజయవాడ-2 *

ప్రతివారం 12 తేదీ వెలిక్షిహోటలి సుమతి బిల్డింగ్ గాంధినగర్ ఫోన్ : 288

1 * గుంటూరు *

ప్రతివారం 18-వ తేదీ ఉదిని శ్రీ కృష్ణ భవన్ నేవల్ రోడ్డు ఫోన్ : 151

1 * మదరాసు *

ప్రతివారం 14 15 అంబాసిడర్ హోటలి 151 మౌంట్ రోడ్ ఫోన్ : 86928

హైదరాబాదు

ప్రతి నెల29 తేదీ, శాక్షమహాలి హోటలి కింగ్ కోఠీరోడ్ ఫోన్ : 5591:

సంప్రతింపు వేళలు: ఉ॥ 7-30 నుండి మా॥ 12-30 వరకు, సా॥ 4 0 నుండి రాత్రి 7-30 వరకు. విజ్ఞాపైన వైద్య సలహా కొందరు ఫీజులకప్పుకొందుకుకు! మాసంలో వెళ్లదురు

"నవరత్న కల్ప" వారండి

కుష్ఠాలు మూత్రాశయ మూత్రాశయ సంబంధ గోపేదకములు పిలమణులువగైరా కొమ్మిది విజయవంతంగా కలవివి.

నరముల బలహీనత అజీర్ణవ్యాధులు పోదకాలు భగందరము బొల్లి నాడీ వ్రణము మూలవ్యాధి ఉబ్బసం రక్తదోషం దీర్ఘవ్యాధులు మాత్మవ్యాధులు పోగొట్టి పూర్ణారోగ్యం ఇచ్చుటలో పాటిలేనిది

కవిరాజ్‌గారు తమ దివ్య ప్రదేశములకు కూడవిచ్చేయదురు బెంగుళూరు, మైసూరు, కోయంబత్తూరు, సేలం, కడలూరు, తంజి కోణం, తంజావూరు, తిరుచినాపల్లి, మధురై, తిరువనేల్వేలి, తిరువేంద్రం, క్విలోన్, కొట్టాయం, ఎర్నాకులం, మరియు కాలికట్ ఉచిత విజిటింగ్ వారండి

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams: 'Navratna

ప్రకటన

కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలోని శ్రీ దేవరకొండి శాగన్నగారి అన్నసత్రం ట్రస్టీ పదవిని కోరుకొన్నారు తమ పూర్తి బిలాసము, కులము, వృత్తి, వయస్సు, నెలవారి ఆదాయము ఆస్తి, మొదలగు వివరములతో తమ దరఖాస్తులు గుడివాడ సబార్డినేటు జడ్జి గారికి 30-9-56 తేదీకి అందునటుల పంపుకొనవలెను

(సం) లక్ష్మణాచార్య గోకర్ణేశ్వరరావు, ట్రస్టీ
గుడివాడ, 4-9-56.

నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము ఎక్కిళ్ళు, నిస్సత్తువ మొదలగు వాటిని హరించి బలము రక్తవృద్ధినికలిగించును 20ఔన్సు డబ్బీ రు 8-4 పోస్టేజీకు 1/1 పి పి ఏ అండ్ కో, "ఆయుర్వేదవనమాల" పెరిదేపి నెల్లూరు జిల్లా

డెంటానిక్

ఆంటి సెప్టిక్ టూత్ పౌడరు రోజా వాడుటకు ఆదర్శమైనది.



దంతములకు మెరుగునిచ్చును
చిగుళ్లకు బలమిచ్చును
నోటి దుర్వాసన పోగొటును
మనోహరమైన స్వాదనిచ్చును

బెంగాల్ కెమికల్
కలకత్తా : బొంబాయి : కాన్పూరు.

మద్రాసు రీజుకు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు ఆర్ ఎల్ గాండర్ లిమిటెడ్
59, బందరు వీధి, మద్రాసు-1
ఆంధ్రప్రదేశ్ కు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు సత్యనారాయణ హార్డ్వేర్ ఐమ్మరవీధి, విజయవాడ-1 & విజయనగరం.

బాల్సి
మహాపాడ సమస్త చర్మవ్యాధులకు అమోఘ చికిత్స
క్వాలిటీలు సిలవో పుచిషం
జి.వి.రెడ్డి & కంపెనీ

రాష్ట్ర ప్రభుత్వ ఋణం వసూలు

మొత్తం రు 7,52,42,600

కర్నూలు, సెప్టెంబరు 6 రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రు 6 కోట్ల ఋణానికి మొత్తం రు 7,52,42,600 వసూలయింది

ఇందులో జిలాల వారీగా వసూలైన మొత్తాల వివరాలిచ్చి: (1) శ్రీకాకుళం రు 27 49 లక్షలు (2) విశాఖపట్టణం రు 13 80 లక్షలు (3) తూర్పు గోదావరి రు 71 48 లక్షలు (4) పశ్చిమ గోదావరి రు 66 77 లక్షలు (5) కృష్ణ రు 202 60 లక్షలు (6) గుంటూరు రు 102 21 లక్షలు (7) అనంతపురం రు 65 74 లక్షలు (8) కడప రు 79 76 లక్షలు (9) నెల్లూరు రు 46 51 లక్షలు (10) కర్నూలు రు 26 94 లక్షలు (11) చిత్తూరు రు 41 20 లక్షలు

డా॥ రాధాకృష్ణన్ 69 వ జన్మదినం

న్యూఢిల్లీ, సెప్టెం 5: ఉప రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఇవాళ 69 ఏళ్లు నిండాయి

ఈ ఉదయం ప్రత్యేకంగా రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూ ఉపరాష్ట్రపతి యింటికి వెళ్లి, వారిని అభినందించారు. డా॥ ప్రసాద్, శ్రీ నెహ్రూ ఉభయులూ, డా॥ రాధాకృష్ణన్‌కు పుష్పగుచ్ఛాలను బహూకరించారు

బాల్కన్ జి బారీకి చెందిన ఒక బాలికలంటు ఉపరాష్ట్రపతికి పూలదండ వేశారు

తరవాత కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఉన్నతాధికారులు, పురప్రముఖులు డా॥ రాధాకృష్ణన్‌ను చూచి, తమ శుభాకాంక్షలు తెలిపారు

ఉపరాష్ట్రపతి, యథాప్రకారం రాజ్య సభా కార్యక్రమంలో పాలొన్నారు.

ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, యీ నెల 25 వ ఇండోనీషియా, జపాను, సెవా దేశాల పర్యటనకు బయలుదేరుతారు.

వీరు ముందు ఇండోనీషియాకెళ్లి తమ 29 వరకు అక్కడ ఉంటారు 30 వ తేదీన టోక్యో వెళ్లి జపానులో వారం రోజులు పర్యటిస్తారు ఉపరాష్ట్రపతి సెవా పర్యటన అక్టోబర్ 10 వ అరం భం అవుతుంది వీరు సైగాలో 10 రోజులు గడుపుతారు.

మురుగన్ టాకీస్
(మద్రాసులో)
ఆదివారము ఉ॥ 10 గంటలకు
వయ్యారిభామ
కాగితం : నాగేశ్వరరావు, ఎస్ వరలక్ష్మి

హస్త రేఖాశాస్త్ర సంగ్రహము
ప్రపంచమంతు వర్యాత అద్భుతాదృష్టమైనవి చిత్రపటములతో కేటలెట్లుగా తెలుపు అపూర్వ తెలుగు గ్రంథరాజము పోస్టేజీతో సహా రు 3-12-0
దైవజ్ఞ ఇనటూరి కణ్ణంబరావు
మారిపేడ, తెనాలి

సిందియా
రంగూన్/మద్రాసు
ఎం వి సోనావటి
వైస్రీయరు రంగూను నుండి ప్రయాణీకులతో 10-9 66 తేదీ ఉదయం 7 గంటలకు మద్రాసు చేరనున్నది
స్టీమరు వచ్చిన వెంటనే పోర్టు క్వేద్ద ప్రయాణీకులు దిగుగలరు
స్టీమరు 15 9-1956 న రంగూన్‌కు బయలుదేరును
ఏజెంట్లు:
కే పి వి షేక్ మహమద్
కాధర్ & కంపెనీ,
41, లింగిచెట్టువీధి, మద్రాసు-1
లేదా "JALANATH" ఫోన్ 4972/8
డెక్ ప్రయాణీకుల బోర్డులు:
ఎ ఎస్ సతక్ తంబి
మారికర్ & కో,
289 అంగప్పనాయకన్ వీధి, మద్రాసు-1
లేదా "PEACE" టెలిఫోను 4728

హిందుస్థాన్ ఎవియార్డ్ (ప్రైవేట్) లిమిటెడ్, విశాఖపట్టణం
టెండరు నోటీసు
రిజర్వ్‌డ్ డివిజన్ యింజనీరింగు ఫరమ్స్‌నుండి మరియు పి డబ్ల్యు. డి, ఎమ్ ఇ ఎస్ రైల్వేలచే ఆమోదింపబడి ఫుసుక్లాసు లిస్టింగు నిర్మాణములో అనుభవము గల రిజిస్టరు కాబడిన క్లాసు I కంట్రాక్టర్ల వద్దనుండి ఈ దిగువ పంకజాదాలను చే "యార్డులోపల కంట్రెక్ట్ ఏయిర్ ట్రెస్పాస్ మరియు కేబుల్ నిర్మాణము కొరకు టెండర్లు 25 9-56 హాయంత్రం 3 గంటల వరకు కోరబడుచున్నవి మొత్తము అంచనా రు 79,000 షెడ్యూలు, డ్రాయింగ్సు, తదితర వివరములకు సివిల్ యింజనీరింగు ఆఫీసునుండి ఆఫీసు పనిచేయు కాలమందు రు 20 చెల్లించినచో పొందవచ్చును దీనికి చెల్లించిన సొమ్ము తిరిగి యివ్వబడగు బయానా మొత్తము రు 1,580 రొక్క రూపములోగాని లేక డ్రాఫ్ ద్వారా చీఫ్ అకౌంటెంట్, షిప్‌యార్డ్ వారికి అర్పించు మనిగా దిపాజిట్టు చేయవలయును
(సం) ఎస్. ఎన్ గుప్త,
సివిల్ ఇంజనీరు.

ఇంగ్లీషు మూలంగా సంస్కృతికి చెరుపురాదు

సంస్కృతంపట్ల వ్యతిరేకత పనికిరాదని మంత్రి విజ్ఞప్తి

గుంటూరు, సెప్టెంబరు 5 "ఇంగ్లీషుభాషవల్ల భారతీయ సంస్కృతికిగాని, మన నాగరికతకుగాని భయమేమాత్రమూ లేదు "సంస్కృతభాష లేకపోతే మనకు విజ్ఞానమే లేదు" అని శారదా నికేతనంలో పారిశ్రామిక విద్యాలయ భవనానికి నిన్న ప్రారంభోత్సవంచేస్తూ దేవాదాయ ధర్మాదాయాలశాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి అన్నారు.

సభకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు అధ్యక్షత వహించారు. సభికులను జిల్లా భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షుడు డాక్టరు వి వీరయ్య చౌదరి స్వాగతం చెప్పారు ఈ భవనం నిర్మాణానికి అయిన రు 14 500లో సగంభారత్ సేవక్ సమాజ్ భరించిందని వివరించారు మంత్రి శారదా నికేతనం తిరుపతి పశ్చిమపత్రం ఏర్పరిచారు

మంత్రి ఇటా అన్నారు "సత్యం, ధర్మంమీద ఆధారపడిన మన జాతి తన ఎదుటి పైనది, జాతీయం కానిది ఇటువంటి సంస్కృతి జాతీయం కావడం అంటే సర్వ ప్రపంచ వినాశనమన్నమాట"

"భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష ప్రపంచభాషలన్నింటికీ సంస్కృతం మాతృక, అని అందిరూ గుర్తించారు అనేక దేశాలలో సంస్కృతి భాషాభ్యాసం జరుగుతుంటే మన దేశంలో సంస్కృతం పద్దనే వారు కొందరు, తెలుగు, హిందీ, ఇంగ్లీషులతోనే సతమతమవుతున్న పిల్లలకు సంస్కృతం 'గద్దపం' అన్నారుమనవి కురికొందరు పెద్దలూ ప్రచారం చేయడం చాలా విచారం కలిస్తున్నది ఇది తెలిసి చేస్తున్న ప్రచారమో తెలియక చేస్తున్న ప్రచారమో అర్థం కావడం లేదు"

"మాతృ భాషతోపాటు గ్రీక్, లాటిన్‌వంటి రెండు భాషలయినా విధిగా నేర్చుకోవ నిన పద్ధతి పాశ్చాత్య దేశాలలో మొన్న మొన్నటి వరకూ ఉన్నది ఇంగ్లండ్ లోని విశ్వవిద్యాలయాలలో అధ్యాపక పదవి సంపాదించాలంటే పి హెచ్ డి సంపాదించి తీరాలి పాశ్చాత్య దేశాల కైకిగిలో ఇల్లా ఉండగా సంస్కృతి భాష నేర్చుకోవాలికి మనదేశంలో వ్యతిరేక భావం మానిపడడం ఆశ్చర్యం కలిగిస్తున్నది సంస్కృతం వస్తే మిగతా దేశ భాషలను నేర్చుకోడం సులభం సంస్కృతం దేశభాషలకు పుష్టినిస్తుంది మన సంస్కృతి కంతకూ సంస్కృతమే ఆధారం"

అటు తిరువారి శారదావిలాసం వంటి జాతీయ విద్యాసంస్థల పట్ల ప్రభుత్వ శ్రద్ధను మంత్రి వివరించారు.

శారదావిలాసాన్ని విస్తరించడంలో శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మ ఆశయాలను వివరించి ఆ ఆశయాలకు తెరుపు కావుంటా యీ సంస్థను నిర్వహించమని దేవాదాయ ధర్మాదాయ శాఖకు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు

పాఠశాలను ఇటువంటి జాతీయ విద్యా కేంద్రాలకు పంపించక కాన్వెంట్ పాఠశాలలకు పంపించడం సాంస్కృతిక వినాశానికి చెరుపు అని పండితి గోపదేవ్ హెచ్చరించారు.

ప్రజాస్వామ్యంలో ప్రజల సహకారం అవసరాన్ని ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు వివరించారు అటు తరువాత ఇట్లా అన్నారు "ప్రజల శక్తిసామర్థ్యాలను, ఉత్సాహాన్ని నిర్మాణాత్మక కృషిలో వినియోగించడానికి భారతీయేక్ సమాజ్ వంటి సంస్థలు ప్రయత్నించాలి శారదా నికేతనాన్ని 1922 లో కొల్పారు మహిళల అభ్యున్నతికి ఈ సంస్థ అవిరళ కృషి చేస్తున్నది"

"సంస్కృతమూ ఇంగ్లీషూ రెండూ గొప్ప భాషలే వీటిమధ్య పోటీగాని, వైరుధ్యంగాని లేవు సంస్కృతం గొప్ప భాష విజ్ఞానము. ఇంగ్లీషు కూడా గొప్ప భాషే, ప్రపంచభాషగా రూపొందింది పాంతరిక పర్యాయ పదాలూ, ఆధునిక శాస్త్ర విజ్ఞానానికి ఇంగ్లీషు అవిచార్యం"

పాఠశాల సంగీత నృత్య ప్రదర్శనలు జరిగినవి శాకుంతలం నాటకంలో ఒక అంకాన్ని ప్రదర్శించారు శ్రీ వేలి బలపతిరావు బందర సమర్పణ చేశారు

బొంబాయి, మైసూరుకు వెళ్లే ఉద్యోగులు

సహాయం: హైదరాబాదు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, సెప్టెం 5: ప్రస్తుతం హైదరాబాదు ప్రభుత్వంలో పనిచేస్తున్న కొందరు తెలుగు వారు అవసరాన్ని జవాసు, ప్రభుత్వాలు మంచివైన వారు బొంబాయి మైసూరు రాష్ట్రాలకు వెళ్లిపోయేయి ముందు, హైదరాబాదు ప్రభుత్వం ఒక సెలవు తీరం ఉచితంగా ఇచ్చివంపాలని సంకల్పించింది తెలంగాణాలో ఉండిపోయేతెలుగువారు నాకర్లకుమాత్రం యివ్వరు

మైసూరు, బొంబాయి రాష్ట్రాలకు కేటాయింపైన ఉద్యోగులు, ఆ రాష్ట్రాలకు వెళ్లేముందు రెండు నెలల తీరం మంగగా ఇవ్వాలని కూడా హైదరాబాదు ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఈ విషయాన్ని బొంబాయి, మైసూరు ప్రభుత్వాలకు, వాటి అభిప్రాయాల కోసం, హైదరాబాదు ప్రభుత్వం తెలియజేసింది మూడు రాష్ట్రప్రభుత్వాలకు ఏకాభిప్రాయం కుదిరిన తర్వాత నిర్ణయం వెల్లడి అవుతుంది.

నిజాం పెద్దకొడుకు తాత్కాలిక భరణం

హైదరాబాదు న్యాయస్థానం తీర్పు

హైదరాబాదు, సెప్టెం 5: నైజాం 'నిధి' కార్యదర్శి శ్రీ టి రామకృష్ణరావుపై, వీరారి యువరాజా వేసిన వ్యాజ్యంలో, తాత్కాలికంగా నెలకు 21 వేల రూపాయలకు 68 వేల అలవెన్సుగా యివ్వాలని సదరన్ సిటీ న్యాయస్థానం యిజారీ తీర్పునిచ్చింది తిరుగు 450 వేల యువరాజా వీరారి యువరాజా యీ వ్యాజ్యం వేశారు

నైజాం నవాబు యేర్పాటు చేసిన, యీ నిధినుండి వీరారు యువరాజాకు యేటా 6 లక్షలు లభిస్తున్నవి ఈ సంవత్సరం మొదటి మూడు నెలలకు 150 వేలు యిచ్చారు. అతనివారి ఏకారణం చేతనో—బహుశః నైజాం నవాబ్ ఆదేశం మేర—యువరాజాకు యివ్వవలసిన మొత్తం యివ్వలేదు. అందుకోసం, యువరాజా యీ వ్యాజ్యం వేశారు

క్రైస్తవ మత ప్రచార కుల కార్యకలాపాలు

నియోగి సంఘం నివేదికపట్ల బిషప్‌ల నిరసన

బొంబాయి, సెప్టెంబరు 5 మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో క్రైస్తవ మత ప్రచారకుల కార్యకలాపాలపై నియోగి సంఘం ప్రకటించిన నివేదికపట భారత క్రైస్తవ బిషప్‌ల స్థాయిసంఘం నిరసన తెలియజేసింది ఈ నివేదిక మూలంగా దేశంలో చెలరేగిన దుమారాన్ని పద్దు బాటు చేయవలసినదిగా కేంద్రప్రభుత్వానికి, మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది దివిలల్ల క్రైస్తవులు యాభైమంది భయభ్రాంతులై పోయారని ప్రభుత్వం నిరిని వ్యవస్థలను చేయాలనీ యీ పరామర్శం అర్థంచింది

మంత్రుల రాకలు పోకలు

మద్రాసు, సెప్టెంబరు 6: ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీ ఉదయం విమానంలో హైదరాబాదు వెళ్ళారు.

విద్యుత్ శాఖామంత్రి శ్రీ గాజులప్పన్న నిన్న రాత్రి తిరుపతి నుంచి మద్రాసుకచ్చి నేడు యింవిమానంలో హైదరాబాదు వెళ్ళారు ఆంధ్ర వ్యవసాయమంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి నిన్న రాత్రి తిరుపతి నుంచి మద్రాసు వచ్చారు ఈ పాయంత్రం వెలూరు మీగుగా ప్రొద్దుటూరు వెళ్ళారు

స్థానిక సంస్థల మంత్రి శ్రీ ఏ విశ్వేశ్వరరావు నిన్న మద్రాసు వచ్చారు.

క్షయ టీకాలు అవాంఛనీయం

శాస్త్రవేత్త బావాలు రాజాజీకి ఆసరా

మద్రాసు, సెప్టెంబరు 6 అమెరికాలో ఆరోగ్యశాఖ, బోరోరికాలోను, మస్‌కోటీ జిల్లాలోను క్షయ, బి సి జి టీకాలను గురించి పరిశోధనలు జరిపారు

ఆ శాఖ డైరెక్టరు, డా॥ కోల్ హామర్ ఈ టీకాలవల్ల ఏమీ లాభం కలడంలేదని పైగా కొరుపు జరుగుతున్నదని అన్న నిర్ణయాలకు వచ్చారు

డా॥ హామర్ క్షయ టీకాల వ్యవహారంలో చాలా దక్షుడు ఇంతివరకు ఈ క్షయనివారణకు బి సి జి టీకాలు మంచివని ప్రపంచించిన వాడు మద్రాసు ప్రభుత్వం రాజాజీ ఉద్యమానికి జవాబుగా బి సి జి టీకాలను పరిశీలించుకుంటూ ప్రకటించిన కరపత్రంలో ఆ టీకాలు నిరపాయకరాలనీ క్షేమాలు అని చెప్పడానికి డా॥ హామర్ అభిప్రాయాలను ఉటంకించి వున్నారు ఇప్పుడు ఆయన తన అభిప్రాయాన్ని మార్చుకొని ఈ టీకాలవల్ల తక్కువ ఫలితం కేకపొగా చేటు అధికంగా వున్నదన్న నిర్ణయానికి పరిశోధన చేసి చేసి వచ్చారు

1955 అక్టోబరు 17 వ తేదీ వాడు డా॥ హామర్స్, డా॥ లాబెస్సుతో కలిసి బి సి జి టీకాలు క్షయనివారణకు ఇతర మార్గాలు అన్న విషయాన్ని ఒక సభలో చదివారు అందులో హామదాయకంగా బి సి జి టీకాలను వేసే పద్ధతి ఉపద్రవకరమైంది

నేను ఈ మధ్య నడిపిన పరిశోధనలు ఈ తీర్మానానికి విరుద్ధమైన ఫలితాలను ఇచ్చాయి హామదాయకంగా ఈ టీకాలు వేయడం తగదని ఇందువల్ల చేటుకున్నది అని అనదగిన నివేదికలో బాగా డా॥ హామర్స్ ఈ నివేదిక త్వరలోనే ప్రకటిస్తారు

రాజాజీకి ఆనివేదిక ప్రతి ఒకటి వచ్చింది దీన్ని శాతాలప్పటి (బంగిడ్ పూర్) లో ప్రధాన వైద్యుడు డా॥ ఎస్ నేగి రాజాజీకి పంపించారు ఆయనకు డా॥ హామర్ పంపించారు అందులో వున్న విషయాలన్ని ఇవ్వాళ ఇట్లా బట్టబయలు చేస్తూ తన వ్యవహారం ముఖ్యమైంది అవసరమైనది కాబట్టి విషయాలను ప్రకటిస్తున్నాను, ప్రభుత్వం డా॥ హామర్ వంటి మహా ప్రసిద్ధుల భావాలను స్వీకరించి ఆయినా, ఈ బి సి జి టీకాల ఉద్యమాన్ని మానుకోగలరని ఆశిస్తున్నాను అని అన్నారు

ఒక్క డా॥ హామర్ మాత్రమే గాక స్వీడన్‌లో (శ్రీ జాల్ గెర్ సూడా ఇదే నిర్ణయానికి వచ్చారు ఆయన అన్న మాటలు ఇంకా బి సి జి టీకాలు నిరపాయకరాలని నమ్మేటి కాలం అయిపోయింది ఇప్పుడు ఆనవాళ్ల పనికిరాదు అటీకాలు అపాయకరమైనవి స్వీడన్‌లో జనబాహుళ్యాన్ని ఈ టీకాలకులోను చేయడం ఇక ఎంత మాత్రం తగదు దీన్ని ఆపివెయ్యాలి

డా॥ హామర్ తన నివేదికలో డా॥ జాల్ గెర్ ఈ మాటలను సూడా ఉటంకించారు"

పర్లాకిమిడి అల్లరుల్లా వాయిదా తీర్మానం త్రోసివేత

కటక్, సెప్టెంబర్ 5: 1954 అక్టోబరులో జరిగిన పర్లాకిమిడి అల్లరులో అరెస్టయినవారిని, ప్రభుత్వాధికారులు చేరాలోపణ చేసినవారిని తుమించి విడుదల చేయాలని కోరుతూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సిద్ధారథ కుమార్, నేను రాష్ట్ర శాసనసభలో వాయిదా తీర్మానం ప్రతి పాదించ దలచారు గా, దానిని శ్రీ పండితపారిదాసు నిరాకరించారు.

శాసనసభ సమయము పదూ పేశ్ నేడు ప్రారంభమైంది శ్రీ కుమార్ ప్రసంగ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ చౌదరి కల్పించుకుంటూ, యిదిప్రజలకు ఆందోళనపరచే సమస్యగాదని పోలీసు కాల్పులు, భూసీయా పత్యాగ్రహం వంటి వాటి ప్రసక్తి అయితే కొంత అర్థముండేదని అన్నారు

పప్లు మెంటరీ డిమాండ్ల సందర్భంలో యీ ప్రసక్తి లేవదువని సభాపతి చెప్పారు.

10 మంది త్రాగుబోతులకు జరిమానా

కూడ్లూరు, సెప్టెంబరు 8 బందిపోటు పరమా పంలో ఆగస్టు 26 తేదీరాత్రి కూడ్లూరు పట్టణ ఇన్స్పెక్టరు కాపయ్య నాయుడు వారి సిబ్బందితో వెళ్లి పొరాయి త్రాగిన 8 మందిని అరెస్టు చేశారు మూడ్లు మేజస్ట్రేటు టి పెంకటరత్నము కలా 20/లు జరిమానా విధించారు.

"నా నెలబరు 550 మీరు అంతకాలం జీవించాలి"

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: ఇవాళ రాజ్యసభలో ఉప రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ 5, 550 వ ప్రశ్నకు రక్షణ వ్యవహారాల మంత్రి శ్రీ కుమారమంగళం నెహ్రూ సమాధానం చెప్పాలని కోరారు శ్రీ త్యాగి, లేచి ఉపరాష్ట్రపతి అధ్యక్షతన సందర్భంలో తమ సుభాకాంక్షలను తెలియజేస్తూ "నా నెంబరు 550 మీరు అంతకాలం బతికాలని ఆశిస్తున్నాను" అనేదేకి సభలో హర్షధ్వానాలు చెలరేగాయి.

ఆకాశవాణి

ఆదివారం, సెప్టెంబరు 9

విజయవాడ

ఉ॥ 6-50 స్వాగతం 6 55 ప్రసార విశేషాలు 7 తెలుగున వా॥ 7 15 గీతం మంజరి (రి) 7-30 వ్యాకరణం వెంకట స్వామినాయుడు. బయోలిన్ 8 ఆంగ్లమున వా॥ 8 15 ఎ ఐ ఆర్ వాద్య బృందం 8 30 సంస్కృతమున కార్యక్రమం (మద్రాసునుండి రిలే)

మ॥ 1 ఎ ఐ ఆర్ వాద్యగోష్ఠి 1 30 (రి) 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 సుగమసంగీత 2-15 ఆటవిడుపు

సా॥ 5-30 హరికథాగానం రామవరపాలెం శాస్త్రి 6 పాటకి ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా॥ 6 15 గ్రామ॥ కార్యక్రమం బ్రహ్మాయాయుడు (బుర్రకథ) 7 తెలుగున 7 15 బుర్రకథ (2 వ భాగము) 7 30 టి గీతావళి టి రామకృష్ణశాస్త్రి 7-45 సంప్రదాయ వాటక సంగీతం-అద్దంకి శ్రీరామమూర్తి 8 హరికథా గానం కంకర రామసూరిపంతులు 8 30 ప్రస్తుత విశేషము (ఆంగము (ప్రసంగం) 8-45 భక్తిగీతాలు (రి) 9 ఆంగమున వా॥ 9 15 గీతావళి టి రామకృష్ణశాస్త్రి 9 30 రసమయి హైదరాబాదు తెలుగు సంపాదనములలో బాహిర్యవహార (ప్రసంగం) జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి (హైదరాబాదు నుండి రిలే) 9-45 కల్పిత (రి) 10 ప్రసారసమాప్తి

మద్రాసు - (ఎ)

ఉ॥ 6 50 స్వాగతం 6 55 కార్యక్రమవివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 తమిళ వా 7-30 ఉదయ గానం (రి) 8 15 రాగం పువ్వనం

మ॥ 1 ఎ ఐ ఆర్ వాద్యగోష్ఠి 1 30 (రి) 1 40 హిందీ వా 1-50 (రి) 2 తమిళ వా 2 10 సుగమ సంగీత 2 30 కె సుబ్రహ్మణ్యం (భక్తి గీతాలు) 3 యస్ బాలసుబ్రహ్మణ్యం టి బాలసుబ్బరాయులు బయోలిన్ తో యం బత్తూరు రామస్వామి మృదంగంవిల్వాద్రి అయ్యర్ ఘటం

సా॥ 5 పాశ్చాత్య సంగీతం (రి) 5-30 యస్ త్రిపురసుందరి 6 5 ప్రాంతీయ వా 6 15 తమిళ రూపకం 6 35 ఎ శ్రీకంఠయ్యర్-వీణ 7 15 తమిళ వా 7 30 సంధ్యా గానం (రి) 7 45 పి యస్ అంగప్పపిళ్ళై-జాదస్వరం (తిరుచి) 8 30 కీ లక్ష్మీనారాయణ-బయోలిన్ 9 యస్ వీరరాఘవన్ 9 45 పాశ్చాత్య సంగీతం (రి) 10-30 ప్రసార సమాప్తి

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగు వా 7-15 కీరమూర్ పోదిలు వాదస్వరం (రి) 7 30 పాటులపై 8 ఆంగ్ల వా 8 15 మలయాళరూపకం 8-30 సుప్రభాతం-సంస్కృతి కార్యక్రమం గణేశస్తోత్రం (వివిధ కార్యములుసుండి) డా॥ బి రాఘవన్

మ॥ 1 ఎ బి 1 30 ఆంగ్ల వా 1 40 (రి) 1 50 తెలుగు వా 2 వేణువు 2-15 ఆటవిడుపు 3 ఎ బి

సా॥ కే ఎ బి 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆంగ్ల వా 6 5 ప్రాంతీయ వా 6-15 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా, 7-15 గ్రామ॥ కార్యక్రమం 7-30 (శోభన పరిచయం 7-45 ఎ బి 8 30 ప్రస్తుత విశేషం 8-45 ఎ మిత 9 ఆంగ్ల వా 9 15 విశ్వరాజ్య పరిణతి కార్యక్రమం 9 30 రసమయి 9 45 శ్రోతలకోరిక పాటలు (రి) 10-30 ప్రసారసమాప్తి

హైదరాబాద్

ఉ॥ 6 50 సుప్రభాత్ 7 తెలుగు వా 7 15 కర్ణాటక సంగీత పాఠం 7 30 ఎం కనక గురాంబ గీతావళి 7 45 కన్నడ వా 8 ఆంగ్ల వా 8-15 హిందీ వా 8 30 హిందుస్థానీ సంగీత పాఠం 8 45 ఘజల్ 9 ఆవో బచ్చో 9 45 బాలబిడియం 10 20 ఎ 5 భామ మతి 11 సుభాస్ భాస్ - తిల్లా 11 30 రుచులకూరి విశేష కార్యక్రమం

మ॥ 12 30 ఫిల్మ్ గానాలు (రి) 12-50 మరాటీ వా 1 ఖయాల్ 1-30 (రి) 1-50 తెలుగు వా

సా॥ 5-30 ఘజల్ 5 40 స్థానిక ప్రకటనలు 5 45 ఖయాల్ 6 మరాటీలో కార్యక్రమం 6-30 గ్రామసీమ వారిపని విధిశాటకం 7 తెలుగు వా 7-15 గీతావళి ఎం కనక దుర్గాంబ 7 30 పర్వతనేని వీరయ్య చౌదరి 8 30 ప్రస్తుత విశేషం (అం) 8-45 (రి) 9 ఆంగ్ల వా 9 15 ఉర్దూ వా 9-30 రసమయి హైదరాబాద్ తెలుగు సంగీతములలో హిందీ పాటలు (ప్రసంగం) జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి 9 45 ఘజల్ 10 సుభాస్ భాస్ అల్లా 10-15 ఖయాల్ 10-30 ప్రసారసమాప్తి

* * *

సోమవారం సెప్టెంబరు 10

విజయవాడ

ఉ॥ 6 50 స్వాగతం 6 55 ప్రసార విశేషాలు 7 తెలుగున వా 7-15 (రి) 7 30 మద్రాసువలె 8 ఆంగ్లమున వా, మ॥ 12 30 మా॥ పాఠాలు 1 (రి) 1 40 హిందీలో వా 1-50 తెలుగున వా 2 కారెట్ 2 10 ఉ॥ పాఠాలు (అం) 2 50 ప్రా॥ పాఠాలు

సా॥ 5-30 వి వి కనకదుర్గ-వయోలిన్ 5 45 సంగీతకృతి 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా 6 15 గ్రామ కార్యక్రమం కోళ్లి పెంపకం తేనెటీగల పరిశ్రమ (ప్రసంగం) వి కృష్ణమూర్తి 7 తెలుగున వా 7-15 గోష్ఠిగానం 7-30 (రి) 7-45 వాద్య హిందూ ధర్మములు—ఆర్యోక్తి శాస్త్రి (ప్రసంగం: బౌద్ధమతిస్థాపకుడు శాక్యముని (ప్రసంగం) దుగిరాల బలరామ

క్రీడారంగం:

హైదరాబాద్‌కు జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్

4-1 గోలులతో బొంబాయిపై గెలుపు

తిరువేంద్రం, సెప్టెంబరు 6 మూడు గోలుల తేడాతో హైదరాబాద్ నిన్న బొంబాయిని ఓడించి, జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌ను సాధించింది

నిన్న సాయంకాలం జరిగిన ఈ ఫైనల్ (రీప్లే)లో హైదరాబాదీ మొత్తం నాలుగు గోలులు కొట్టి బొంబాయిని చిత్రంగా ఓడించింది బొంబాయి ఒక గోలుమాత్రం చెల్లు చేసింది



కవితన వేదనలకు చిరస్థాయిగ ఉండే కావ్యరూపం ఇవ్వడం ఉచితం

శ్రీ పుట్టపర్తి సన్మానంలో శ్రీ అనంతకృష్ణశర్మ హితవు

(స్వకీయ విలేఖరి)

కడప, సెప్టెంబరు 5 దేశకాలపరిస్థితులు మారిపోతూ ఉండటం సహజమే కాబట్టి, కవులు కేవలం క్షణికానందాన్ని ఇచ్చే కావ్యాలు వ్రాయక, చిరస్థాయిగా ఉండే కావ్యాలను వ్రాయబూనుకొనాలని శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్లను సన్మానించడానికి జరిపిన సభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు కవి తనవేదనలను ఇలాటి కావ్యకల్పనకు ఉన్ముఖం చేసుకొనడం మంచిదని హితవు చెప్పారు

సమ్మానసంఘ అధ్యక్షుడు శ్రీ ఆగ్రంగనాథము మాటాడుతూ శ్రీ నారాయణాచార్లకు సమర్పించిన ధనం ఏ కొద్దిమంది ధనికుల దానమో కాక కడపజిల్లాలోని అనేక పామర్ల విరాళాల సముదాయమని చెప్పారు అనంతరం డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ శ్రీ కొజవాడ గోపాలరెడ్డి, శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ శ్రీ వారణాసి రామమూర్తి, శ్రీ సురవాది కుంజన్ పిళ్ళై (తిరువాన్కూర్ విశ్వవిద్యాలయం) మొదలయిన అనేక కవిపండితులు సాహిత్యాభిమానులనుంచి వచ్చిన సందేశాలను చదివారు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ తమ సందేశంలో, శ్రీ పుట్టపర్తిరచనలలోని ఆ పాత మధురమైన శిల్పసౌష్ఠవం అనేకమైన ఆంధ్ర జాతీయాభిమానం మొదలైన కావ్యలక్షణాలను ప్రశంసిస్తూ, ఆయనను తన కవితలు మరింత సన్నిహితులిగా చేసినవి, మహాగుణం మరి ఒకటి కలదనీ, అది వారు ఆంధ్రచరిత్రలో ముఖ్యంగా విజయనగర చక్రవర్తుల చరిత్రలో చేసిన పరిశోధన అనీ ఉగ్గడించారు

కడపజిల్లా ఉపాధ్యాయ సంఘం తాము సమర్పించిన విజ్ఞప్తిలో కవిని ప్రజాసామాన్యంతో మరింత సన్నిహిత సంబంధం కలిందుకొనవలసి పనిగా కోరారు.

తరువాత శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి ఈ విధంగా చెప్పారు:

"ఒక్కొక్క యుగానికి ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క పారమ్పర్యతకోసం వెలుగుతుంది ఒక యుగంలో అనేక కవులున్నా ఆ యుగం ఒక రిద్దరు మహాకవుల యుగంగా నే గుర్తింపబడుతుంది మన్నయపాటి నుంచీ ఈ విధంగా జరుగుతూ వుంది నారాయణాచార్యుల యుగపకవుల ఈ సమ్మానం వారికి చాలదు వీరిని మహాకవిగా గుర్తించినవారు అనేకు లున్నారు వీరిని తండ్రిగా, గురువుగా సాహిత్య విషయంలో ఎంచేవారుగూడా చాలమంది వున్నారు వీరి 'వీరి పెనుగొండ లక్ష్మి' విన్నప్పుడే వీరికి గల ఉజ్జ్వల భవిష్యత్తును గుర్తించారు భావకుండిత్యం, మానవీక సంస్కారంవల్ల ప్రజాక్షేమాన్ని' ప్రజాసామాన్యమును, ప్రతిబింబించే, పద్యంగా శేష శేయంగా బయటికివస్తే, అదే పాఠకమైనది వీరిరచనలలో సంస్కారం,మాధుర్యం, ఔచిత్యం, శక్తివులుగూడ మెచ్చుకోగ తిప్పదు పుటపర్తి రచనలలో నిగూఢతత్త్వాన్ని విపరీతంగ పూసుకుంటేనా విమర్శకుడను మాత్రమే అవుతాను రసజ్ఞతి వెనుకబడుతుంది వాడిమిఫలమాధుర్యాన్ని అందించే ప్రయత్నంలో విమర్శకుడు తనచేతి ఉప్పు కారాలతో దానినికలిపి అమాధుర్యాన్ని కొంచెపరుస్తాడు"

"వీరి రచనలు చిరాయువ్యమైనవి భౌతికకాలవారికి గూడ ఉపయోగపడేవి. ఇది సుఖస్తితి రేయటం కాదు వారు కొంత సాహిత్య జ్యోతిచేసు తెలుగు గాబట్టి వీరి రచనల అయస్సును గురించి నేను ధైర్యంగా చెప్పగలను

"ఒకవాడు పుటపర్తిగారు మన మిద్దరమూ కలసి తెలుగు భాషకు ఒక విషంటు పుతయారుచేదామా అన్నాడు' అన్నారు 'మీరు కేవలం విషంటుకాదులుగా ఉండటం వారి వంతే గు' అన్నాను అవును, ఇంతకి మహాకవి, విషంటునిర్మాణంలో మునిగిపోవటం అన్యాయం అనేక మహాకవుల జన్మభూమి అయిన ఆంధ్రదేశంలో నీ ప్రజలు కవులను ఆదరించడం పరాజయం పుట్టపర్తి కేవలం మనకవాడని పక్కకి రాకుండడం లేదు మహాకవి అని పక్కకి తీస్తున్నాము ఏ జాతిఅయినా తాను నిర్మించిన సాహిత్యంతో నే చిరస్థాయి. అవుతుంది పూర్వజన్మసంస్కారంవల్ల అందరు మహనీయులు సాహిత్యవ్యక్తికరలౌతారు. వారి జాతి ఔన్నత్యాన్ని నిల్పగలరు మన భవిష్యత్తు వారిపైనే వుంది ఒక్క కడపలోనే గాక అఖిలాంధ్ర దేశంలో ఈ సమ్మానాలు జరగాలి మీరిచ్చే ధనంతో వీరి దారిద్ర్యం శాశ్వతంగా తీరదు ధనం కంటే ముఖ్యమైనది ప్రజాబాహుళ్యంలో కవులకు ప్రముఖస్థానం ఉండేటం విద్యద్దీపాలు వెలిగితే చాలదు, ప్రతి పట్టణంలోనూ సారస్వతి జ్యోతులు వెలగాలి ఒక చిన్న జ్యోతి ఎంత చిన్న దైనాసరే వెలిగించబడినపుడు అవసరం ఎంతైనా వుంది ఈ సారస్వత రాధన మూతో నే అనడు అనరాదు యువకులు మా స్థానాన్ని స్వీకరించి, విజయోపేతంగా ఈ ఆరాధన జరపాలని కోరుతున్నాను శ్రీ నారాయణాచార్లు తమ ప్రతిధికు తెలిసినట్లు ఒక మహాకావ్యాన్ని వ్రాయాలని కోరుతూ, ఆయన కృషిని, ఆంధ్రదేశ శ్రేయోభివృద్ధులకు శాశ్వతంగా, పురోయోగపడేటట్లు చేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు మాటాడుతూ యిలా అన్నారు "తన వంతో సహకారంతో కాకు మాటలతోనే పనం లేదు కొన్ని సంవత్సరాలక్రితం ఈకడపలోనే ఒక సమ్మాన సభ జరిగింది ఆరోజున నాచేతి మీదుగానే శ్రీ కవిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి కవికి రూ 8500 సమర్పించడం జరిగింది మరల అటువంటి అదృష్టం నాకే లభించడం విశేషమే"

"పుట్టపర్తిని నేను ప్రశంసించడం బాగుంటుంది వీరి తండ్రి నాకు బాగా పరిచయం 18 ఏళ్ల వయస్సులో ఎవరో తిన్న పరిహసించడం మూలంగా ఆయన అమరజీవితం, సురబాల ప్రబోధిక చదవడం మొదలుపెట్టారు తరువాత అప్పయిన కావ్యాలన్నీ, ఇతిహాసంనుంచి సేకరించి, చదివినారు కొంత కాలానికి కావ్యరచనా ప్రావీణ్యతనే యోగ్యతతోపాటు సరసమైన కవిత్వం చెప్పే శక్తిని కూడా సంపాదించుకొన్నారు"

"పట్టుదలతో నే వీరికొన్ని అధికమించి ముందుకు పాగినారు ఎవరు ఏమన్నా రెక్కచేయక కావ్యాలు వ్రాసినారు నిజంగా కావ్యాన్ని కాను అనుభవించిన తర్వాతనే అద్భుతయి చ్చినారు మా గురువుగారు ఒక శ్లోకం చెప్పేవారు దానికర్త యెవరో తెలియదు కానీ దాని అర్థమేమంటే, కావ్యం పదాడంబరంగా కాక రసమయంగా వుండాలి అని రసోత్పాదన యెట్లా కలుగుతుంది? ఔచిత్యమెట్లుగా సమ్మాలు, తలలూపటం, కావ్యచిహ్నాల నిజంగా రసాస్వాదన నిమగ్నద్వారాజరుగదు కాకుండా అనే రివుంది అది మన్ను విమర్శకుడు అవటం ఒకమంచి పద్యం నాలో నేను చదువుకొని అనుభవించి ఆనందిస్తాను దానికి చేరువవాదంతో నిమిత్తంలేదు కన్నడంలో సర్వజ్ఞమూర్తి అనే కవి వున్నాడు ఆయన ఒక పద్యంలో "నీకు బ్రహ్మజ్ఞానం కలిగే మాట్లాడవద్దు, మాట్లాడితే, దొంగకన్నం చేయబోతూ తుమ్మినట్లే" అని చెప్పాడు. సాహిత్యానికి కూడా యిదే సూత్రం పరిస్తుంది ఆ చిత్తశుద్ధి కావాలి వున్నది కాబట్టే నే చెప్పడం విమర్శకుడను కాలేను"

"నారాయణాచార్యుల కావ్యాలను గురించి ప్రత్యేకించి చెప్పవలసిన్నంతగా వారి పుస్తకాలు కొన్నిమాత్రమే దొరికినాయి వారి పెనుగొండ లక్ష్మి యెప్పుడో చదివినదనా అందులో ఒక దరణం నాకింకా జ్ఞాపకముంది"

"ఉలిలో రాళ్ళకు పక్కి లింతలిడి" అన్నది ఈ అపూర్వభావం మొదటి సారి విన్నప్పుడే యీరిండెంతో పైకి రాగలదని అన్నాను వారి శివతాండవం చదవగా విన్నప్పుడు తుంగభద్రా ప్రవాహంలో హాయిగా కొట్టుకుపోతున్నట్లు తోచింది నిజంగా అది ఒక ప్రవాహమే తరువాతి దానిని చదువగా ఎక్కువ ఆనందం కలిగింది తరువాత మేఘదూతం చదివాను నా దృష్టిలో శివతాండవంకంటే యిది గొప్పరచన ఈ మేఘదూతానికి, కాళిదాసు మేఘసందేశానికి కొన్ని పోలికలున్నాయి కాళిదాసు మేఘమే సహాయందైనది దానిలో ఇంద్రసమస్తుడుంటే మరి అందం విరహమూర్తులుంటే మేఘాన్ని విరహవంతులే ఉన్నట్లు వర్ణించినాడు మేఘంపై అభిమానంతో నే కాళిదాసు దానిని దూతగా స్వీకరించాడు మేఘం కాళిదాసులో కలించిన అనుభూతులే పుట్టపర్తిలోనూడా కలించింది. అందువల్ల తానుగూడా మేఘాన్ని దూతగా స్వీకరించినాడు కొన్ని కాళిదాసు భావాలేగాక కాళిదాసు పథాలుగూడా మేఘదూతంలో కనిపిస్తాయి దీనిని ఎవరైనా చౌర్యమంటే అనేక ప్రాచీనకవులను చోరులనవలసి వస్తుంది కాళిదాసునుగూడా చోరుడనవలసి వస్తుంది"

రథ చేమ శబ్దాన్ని వర్ణిస్తూ వాల్మీకి ప్రయోగించిన "స్నిగ్ధ గంభీర నిర్ఘోషం" అనే సమాసం కాళిదాసు రఘువంశంలో కన్పిస్తుంది. దాని అర్థం కాళిదాసు చోరుడని కాదు వాల్మీకి ప్రయోగంలోని పారమ్పర్యాన్ని తక్కగా గ్రహించినాడని అర్థం ఎటువంటి ధ్వని స్నిగ్ధంగా, గంభీరంగా ఉంటుందో వాల్మీకి పలికే కాళిదాసు కూడా గ్రహించినాడని అర్థం అదే విధంగా నారాయణాచార్లుకాళిదాసును సమగ్రంగా అర్థం చేసుకొని అనుభవించినారు అందుకనే మేఘదూతంలో కాళిదాసు భావాలు, పదాలు వుండటం జరిగింది ఈ పదన్ను మరొక కారణంవల్ల గూడ నాకు సంతోషం కలించింది విదుషుల సంబంధం లేక పోవడం నాకు చాల ప్రీతికరంగా ఉంది కొత్తప్రాంతమైన ఈ జిల్లాలో సు 1800 ఏమా చిన్న మొత్తం గాను దీన్ని సేకరించటం గొప్ప విషయమే అందుకు ఎంతో సంతోషిస్తున్నాను"

తరువాత అధ్యక్షుడు శ్రీ నారాయణాచార్యులకుఫలపుష్పదంపతులాంబూలాదులతో సభ సు 1825 సమర్పించి ఆశీర్వదించారు

తరువాత శ్రీ నారాయణాచార్యులు ఇలా ప్రసంగించారు:

"పూర్వకాలంలో ప్రబంధాలు వ్రాసేకవులు ఏదో ఒకరాజు పేరును తీసుకోవటం, ఆ రాజుకు ఒకరాణిని జోడించడం, వారిద్దరికి పెళ్లిచేయడం ఇలాటి విషయాలతో కావ్యాలు ముగించేవారు కథపాఠకదానికి ఋతువర్ణనలు, ప్రేమ విరహఘట్టాలు, చంద్రసూర్యోదయాలు చెప్పేవారు ఈఘాటికనికి యివి కవితా వస్తువులు కావు ఈఘటికనిని ఎన్నో శతాబ్దాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి ముప్పదివలబడి సంవత్సరాలఘాటికి, ఈఘాటికి ఎంతో తేడావుంది ప్రజల అభిరుచులు మారినవి రాజుల చరిత్రలు ప్రజలకు రుచించవు దేశం నలుమూలలా పెద్ద భావవిప్లవం పొంగుతోంది నీతిసూత్రాలు మారడమూ, నీతిశాస్త్ర పునాదులనే కంకిందడమూ జరుగుతూ ఉంది జనతలో కలిగేమార్పులను గుర్తించకుండా వారి ఆశలాలకు సంబంధం లేకుండా కవి వుండకూడదు కదా? మన కాలిక చరిత్రలతో సంబంధం లేకుండా ఏదో ఒక కావ్యం వ్రాయకలమా? ఈభావ విప్లవాన్ని కొంతైనా ఆకళించుకోకుండా కవికావలదా? ఈ సమస్యలు కావ్యవస్తువును బాధిస్తున్నవి జాతీయత అనే భావానికి కూడా అవధి అర్థం మారుతూ ఉంది ఒకవాడు భారతం లోనివి" ఆంధ్రదేశ మొదలుపోరయి" అనేది గొప్పభావం కేవలం అది చాలదు, జాతీయత అనేది యూరప్ చరిత్రలో నెపోలియన్ తర్వాత వచ్చిన జాగరితతకు చిహ్నమని దాని అవసరం తీరిపోయిందని అంటున్నారు. జాతీయతను వస్తువుగా స్వీకరించి మహాకావ్యం వ్రాస్తే కొన్ని ఏళ్లలోనే అది పాతబడక తప్పదు అలాటి కావ్యమే నేను వ్రాయదలచుకుంటే, కావలసిన సామాగ్రి నాకు సిద్ధంగా వుంది గత పదిపన్నెండు సంవత్సరాల చరిత్రపై నేను కొంత కృషిచేశాను తిక్కలితంగా నేను సేకరించిన వివరాలను ఒక మహాకావ్యంగా 3 వేల పద్యాలదాకా వ్రాయవచ్చు"

"కానీ అది నాకు యిష్టం లేదు పెనుగొండ లక్ష్మి వ్రాసిన నాటి భావాలు ఈనాడు నాకులేవు ఆనాడు నాకు విజయనగర రాజులపైన మహాభక్తి మానసం నాలో చాలమార్పు వచ్చింది విజయనగర రాజుల చరిత్రను మహాకావ్యంగా వ్రాయాలనే ఆసక్తి నేడు నాకులేదు. వ్రాయవలసిన కావ్యాన్ని గురించి నా మనస్సులో ఒక అంతర్మథనం జరుగుతూ వుంది. ఒకప్పుడు కొన్ని వ్యాసాలను 'వ్యాసపంపుటి' అని పుస్తక రూపంలో ప్రకటించాను పుంర్ముద్రణకై ఈ మధ్య దానిని చూసినప్పుడు నాకే జుగుప్సగా తోచింది తిరిగి ముద్రించే ప్రయత్నం విరమించుకున్నాను ఈవిధంగా నాలో మార్పులు వస్తున్నాయి. ఒక అవేదన, ఒక క్షోభ, నా మనస్సును కలచుతూ వున్నాయి నా జాతికి ఎలాటి కావ్యం వ్రాయాలి? ఎలాటి సాహిత్యం ఈనాటి ప్రజలకు మార్గదర్శకంగా అనే తపనతో మహాకావ్య ప్రయత్నం చేయలేక పోతున్నాను త్వరలో చిత్త శాంతి కలిగితే మా ఆశీర్వాద బలంతో ఒక గొప్ప కావ్యాన్ని వ్రాయగలనని ఆశిస్తున్నాను"

శ్రీ అనంతకృష్ణశర్మ సభను ముగిస్తూ "నారాయణాచార్యులు ప్రజలలో వచ్చిన మార్పులనుగురించి భావవిప్లవాన్ని గురించి చెప్పినారు యింతకు ముందు కాలాలలోగూడా మార్పులు వచ్చినవి ఈ మార్పులు రావడం మామూలే ఈనాటి విప్లవంకంటే నిన్నటి విప్లవం గొప్పది. మొన్నటి విప్లవం అంతకంటే గొప్పది అని నా అభిప్రాయం తుది కావ్యం నాన్నాయి చ్చేది కావ్యం అనిపించుకోదు కాబట్టి చిరస్థాయిగా వుండేటట్టు పద్యాలసంఖ్యవల్ల కాక గుణంవల్ల గొప్పదైన ఒక కావ్యాన్ని వ్రాయడం మంచిది" అన్నారు

భీమడోలు అభివృద్ధి కేంద్రం

భీమడోలు, సెప్టెంబరు 3 సమాజాభివృద్ధి కేంద్రం అధ్యక్షుడ వీరభద్ర పురంలో కిందటి 80 వ రోజున హరిజన దినోత్సవం జరిగింది ఉద్యోగులూ, గ్రామస్థులూ కలిసి ఉదయం పారిశుద్ధ్యం, శ్రమదానం జరిపారు శ్రీ పి బాలకృష్ణ అధ్యక్షతన సభ జరిగింది హరిజన వాడలో పాక మారిన పాయిలను ప్రదర్శించారు

భారతదేశంలో బల్గేరియా రాయబారిగా నియమితులైన శ్రీ ఇవాన్ పెత్రోవ్ దాన్కలోవ్ ఇటీవల ప్రధాని శ్రీ నెహ్రూను పరిచయం చేసుకున్నారు

ఆంధ్రనాయకులపై తమిళ విమర్శ

తిరుత్తని సభలో ప్రసంగాలు

తిరుత్తని, సెప్టెంబరు 3 ఉత్తర పరిహద్దు రక్షణసంఘ ఆధ్వర్యాన విశ్వవిద్యాలయాల వక్తలలో జరిగిన సభలో, తమిళ జాతీయకులు శ్రీ శివజ్ఞానం ప్రభృతులు, మద్రాసు ఉత్తరపరిహద్దు నిర్ణయంలో జాప్యానికి ఆంధ్ర గవర్నరును, ఆంధ్ర జాతీయులను, మద్రాసు ప్రభుత్వాన్ని, భారత ప్రధానమంత్రిని పైకం తీవ్రంగా విమర్శిస్తూ మాట్లాడారు ముఖ్యంగా ఆంధ్రజాతీయులపై విమర్శ వింతగర్హితంగా అసభ్యంగా ఉన్నది

సభకు శ్రీ ఎస్ రంగనాథ మొదలియారు అధ్యక్షత వహించారు శ్రీ శివజ్ఞానం తన మాటాలు ఘోరణిలో నే ఆంధ్రమంత్రులను, కాకపక్షాలను వ్యక్తిగతంగా విమర్శించారు. ఆంధ్ర సంస్కృతి జాగరితతలను దుయ్యబట్టాడం చిత్తూరుజిల్లాలోని ఆరు తాలూకాలను తమిళ రాష్ట్రంలో చేర్చకపోవడం శ్రీ నెహ్రూది పెద్దతప్పు అని, ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేది ఆంధ్ర శాసనసభ మరూ వేళ ప్రారంభోపన్యాసంలో, పరిహద్దుల తగాదాలను ప్రస్తావించి పొరబాటు చేశారని ఆయన అన్నారు ఈ సిద్ధాంత రాద్ధాంతాలతో తమిళ క్షేత్రధారపోస్తూ, మద్రాసు మంత్రులు ఎందుకా కొరగాకుండా పోతున్నారని అయనవిమర్శించారు ఇతిహాసంలో శ్రీ ఇ ఎస్ త్యాగరాజన్, తిరుమల పిళ్లై, ఎన్ సుబ్రహ్మణ్యం, రషీద్ పాషా, టి కేరవణయ్యరు, మునిస్వామి మున్నగువారు ఉపన్యసించారు

ఈ వారం గెలుపు వీరాదే

R M D C క్రాస్‌వర్డ్ నెం 328 లో
ఎమ్ ఆర్ ఎస్ రామస్వామి తిరువళ్ళవరి
రూ 25,000 ఒక్కటే గెలిచిరి.

R M D C క్రాస్‌వర్డ్ నెం 326 లో
జి ఎన్ సుబ్బురామయ్యర్ పార్క్‌టౌన్, మద్రాసు
రూ 25,000 ఒక్కటే గెలిచిరి

R M D C క్రాస్‌వర్డ్ నెం 328
కిసన్‌దాస్ కాన్‌జీ లోయంబత్తూరు,
ఎమ్ రవీంద్రన్ (గార్డియన్) వి ఎమ్ ముదియప్పచెట్టి, కృష్ణగిరి
మొదటి బహుమానము రూ 25,000 సరిసమానముగా పొందిరి

R M D C క్రాస్‌వర్డ్ నెం 332
డబ్ల్యు ఎన్ గోఖలే 332, పద్మపుర్డ్, జర్కన్ లేఔట్ బాగ్, పూనా-4
కె రామసుందరం 78, జాన్ట్ మూసిపేట్, మధురై
కాళియరాజ్ తండ్రి ఆర్ పళ్లకమ్మపిళ్లై, 77, జాన్ట్ తిరవల్లూరు,
తిరుచురాపల్లి
మొదటి బహుమానం రూ 20,000 సరిసమానముగా పంచుకొని తెరిచియుంచ
150 d లాక్‌కెట్టా పొందిరి
నేడే తప్పక మీ ఎంట్రీ పంపండి

R M D C క్రాస్‌వర్డ్ నెం. 335
ముగింపు తేది 11-9-56
రు. 30,000 గెలువగలరు
యిచ్చిగాక

murphy
model TA224R



a high quality imported RADIO-GRAMOPHONE

ప్రతి మొదటి బహుమతి పొందినవారికి యివ్వబడును.

మీ బట్టలకు ఈ మెరిసే తెలుపును జేర్చుదు

తెలుపు, మెరిసే తెలుపు, తెలుపురో అత్యంత తెలుపు, టినోపాల్‌తోమాత్రమే ఇది సంభవమగును టినోపాల్‌ను ఉపయోగించిన తరువాత మీ తెల్లబట్టలు యొక్క కాంతికి మరియు మెరుగునకు మీరు ఆశ్చర్యపడెదరు మీ తెల్లబట్టలకు అమితమైన వాణ్యతను గలిగించు నిమిత్తం, టినోపాల్ కొంచెమేదాయను

టినోపాల్



"టినోపాల్" కె ఆర్ గైయిగీ, ఎస్ ఎ బాల్ స్విట్జర్లాండ్ వారి రిజిస్టర్ ట్రేడ్‌మార్కు.

అహమ్మదాబాద్ కెమికల్స్ అండ్ డ్రగ్స్ ప్రయివేటు లిమిటెడ్ బొంబాయి.

ప్రకటన

సెప్టెంబరు 8 వ తేదీ వినాయకచవితి యగుటచే మా కార్యాలయమునకు సెలవు 9 వ తేదీ ఆదివారం పత్రిక వెలువడదు

మేనేజరు, ఆంధ్రపత్రిక

గంటల పంచాంగం

శ్రీముఖనామ సం॥ భాద్రపద శు॥ తదియ శనివారం 1956 సం॥ సెప్టెంబరు 8 శనివారం తి॥ తదియ 15-34 చిత్ర 8 46 వర్జ్యం 14-22 ల 15-58 వ

శు॥ పంచమి సెప్టెంబరు 9 ఆదివారం అ॥ పంచమి 15 12 హస్త 8-50 వర్జ్యం 14 59 ల 16-19 వ

ఆంధ్రపత్రిక

ఒక తేదీని మీకరించిన
పత్రిక సత్రికమును తన మకరాంక కరిగి అ
కారంబు నవసేవకునికి
పత్రికాలయము పరమపత్రికకుంబెల్లన్
(మహాకవి పరమము)

శ్రీముఖనామ సం॥ భాద్రపద శు॥ తదియ

శనివారం

కైరో సంప్రతింపులు

కైరో సంప్రతింపులు ఇప్పటికి మొత్తం ఆరుగంటలు జరిగినవి శ్రీ మెంజిస్ పశ్చిమ రాజ్యాల పథకాన్ని కలనల్ నాసర్‌కు అందజేసి, ఆ పథకంలోని వివిధ అంశాలను విశదపరిచారు కలనల్ నాసర్ సావధానంగా విన్నారు శ్రీ మెంజిస్ వివరణ పూర్తి అయిన తరువాత కలనల్ నాసర్ ఈజిప్టు ప్రభుత్వ వైఖరిని, విధానాన్ని వివరించారు పశ్చిమ రాజ్యాల పథకంపై వారి అభిప్రాయాన్ని వెల్లడించలేదు పశ్చిమ రాజ్యాల పథకం ఈజిప్టుకు అంగీకారం కాదని కైరో అధికారవర్గాలు ఇదివరకే స్పష్టంచేయడం జరిగింది ఆ పథకాన్ని ఏవిధంగా, ఎంత మేరకు సవరిస్తే, సంస్కరిస్తే ఈజిప్టుకు అంగీకారంగా వుంటుందోమాత్రం ఈజిప్టు ప్రతినిధులు ఎవ్వరూ ఇంత వరకూ సూచించలేదు. మెంజిస్ ప్రతినిధివర్గంతో జరిపిన సంప్రతింపులలో కలనల్ నాసర్ అయినా ఈ విషయాన్ని ప్రస్తావించలేదు. ఇకముందు సంప్రతింపులను ఎలా సాగించాలో తెలియని పరిస్థితులలో వున్నారు మెంజిస్ ప్రతినిధివర్గం సభ్యులు. కలనల్ నాసర్ ప్రతిపాదనలపై ఏ అభిప్రాయాన్ని వెల్లడించడానికి శ్రీ మెంజిస్ ప్రతినిధివర్గానికి అధికారంలేదు కలనల్ నాసర్ పశ్చిమరాజ్యాల పథకానికి సవరణలను సూచించినా ఆ సవరణలను అంగీకరించడం గురించి ఈ అయిదు రాజ్యాల ప్రతినిధివర్గం ఏమీ చెప్పలేదు కనుకనే కలనల్ నాసర్ ఈ ప్రతినిధి వర్గంతో పశ్చిమ రాజ్యాల పథకాన్ని చర్చించలేదు.

శ్రీ మెంజిస్ కైరో యాత్ర వల్ల ప్రయోజనం ఏమీ వుండదని, లండన్ సమావేశం ఈజిప్టుతో రాయబారాలు జరిపే పద్ధతిని సరిగ్గా నిర్ణయించలేకపోయింది పశ్చిమరాజ్యాలు రాజీ పరిష్కారాన్ని వాంఛిస్తున్నవనే విశ్వాసం, ఈ సంప్రతింపుల పద్ధతిని గమనిస్తున్న వారి కెవ్వరికీ కలగదు "ఈజిప్టు అంగీకరిస్తే పశ్చిమరాజ్యాల పథకాన్ని అంగీకరించాలి లేక నిరాకరిస్తే,ఆ నిరాకరణ ఫలితాలను అనుభవింపవలసి వుంటుంది" అనే ధోరణిలో పశ్చిమరాజ్యాలు వ్యవహరించి నంతకాలం సూయజ్ సమస్య సంప్రతింపుల ద్వారా, శాంతియుతంగా పరిష్కారంకాదు

శ్రీ మెంజిస్ ప్రతినిధివర్గం లండన్, కైరోల మధ్య తిరుగుతూ వుండడంతోనే కాలం యాపన అయిపోతుంది శ్రీ మెంజిస్ కలనల్ నాసర్‌తో జరిపిన సంప్రతింపులపై సమర్పించే నివేదికను పరిశీలించేందుకు తిరిగి 22 రాజ్యాల ప్రతినిధులు సమావేశం కావలసి వుంటుంది ఈ సమావేశం పశ్చిమరాజ్యాల పథకంపై కలనల్ నాసర్ వైఖరిని, శ్రీ మెంజిస్ గ్రహించ కలిగినంతవరకూ, చర్చించడమే పనిగా పెట్టుకొనక శ్రీ నాసర్ ప్రతిపాదించిన పథకాన్ని పరిశీలించి ఆ పథకం ప్రాతిపదికగా రాజీ కుదుర్చుకొనడానికి ప్రయత్నించడం అవసరం.

వంతెనల తనిఖీ పద్ధతి

పరిశీలించాలని ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: వంతెనల తనిఖీ పరిరక్షణ విషయంలో రైల్వే బోర్డు అన్ని రైల్వేమండలాలకు జారీ చేసిన కొత్తనిబంధనలను మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇవాళ లోక్‌సభలో ప్రతిపాదించారు

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు, ప్రాంతీయ ఇంజనీర్లు తమతమ పర్యవేక్షక ప్రాంతాలలో అన్ని వంతెనల తనిఖీకి సంబంధించిన 15, 30 సంవత్సరాలవాటి పాత నివేదికలను పునఃపరిశీలించాలని రైల్వే బోర్డు ఇప్పుడు ఉత్తరువు చేసింది అత్యావశ్యకంగా ఒక చిన్న వంతెన కొట్టుకొని పోయినప్పటికి ఘోరప్రమాదం జరగటానికి అవకాశం ఉండటంవల్ల చిన్న పెద్ద తారతమ్యంలేకుండా అన్ని వంతెనల నివేదికలను తనిఖీ అధికారులు పరిశీలించాలని బోర్డు ఇప్పుడు ఆదేశించింది.

వర్షాకాలంలో వరదల తాలంగా ప్రమాదం ఎప్పుడైనప్పుడు భారీవంతెన వంతెనల కాపలాకు అవసరమైన పరికరాలతో ఒకరిద్దరు వ్యక్తులను నియమించాలనికూడా యీ నిబంధనలలో ఉన్నది

సూయజ్ సమస్య:

నాసర్-మెంజీస్ సంఘ చర్చల్లో ప్రతిష్టంభన

బ్రిటిష్, ఫ్రెంచిపార్లమెంట్లఅసాధారణసమావేశాలు

కైరో, సెప్టెంబరు 7. నాసర్-మెంజీస్ సంఘచర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడిందనీ, శ్రీ మెంజీస్, అమెరికన్ ప్రతినిధి శ్రీ హెండర్సన్ లండన్, వాషింగ్టన్ ప్రభుత్వాలతో సమాలోచనలు జరుపుతున్నారనీ తెలుస్తున్నది

సూయజ్ సమస్యను చర్చించడానికి మెంజీస్ సంఘ రాయబారాలను సమీక్షించడానికి బ్రిటన్ ఫ్రాన్సులు, ఈనెల మధ్యలో తమ పార్లమెంటుల అసాధారణ సమావేశాలు జరుపుతున్నాయి

కాలాన్ని సమావేశాల తరవాతి రుసంక సమావేశాలకై దర్శించదలసినది లేనటు కనపడుతుంది

శ్రీ నాసర్‌తో చర్చల్లో కొత్త ధోరణి ఏదైనా మూసగలగడానికి వీలుంటుందేమో అని ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ మెంజీస్, అమెరికా ప్రతినిధి శ్రీ లాయ్ హెండర్సన్ బ్రిటిష్ అమెరికన్ ప్రభుత్వాలతో సంప్రదిస్తున్నారని తెలుస్తోంది

ఈజిప్టు స్వయంగా కొన్ని ప్రతిపాదనలు చేసిందని కొన్ని విదేశపత్రికలు తెలుపుతున్నాయి కొందరి వార్తలు విరాకరిస్తున్నారు.

శ్రీ నాసర్ నిన్నరాత్రి మరో సమావేశానికి మెంజీస్ సంఘాన్ని ఆహ్వానించారనీ, కాని శ్రీ నాసర్ తమ వాదాన్ని విపమైనా మార్చుకోవందుకల ఇంక చర్చలు నిరర్థకమనీ మెంజీస్ సంఘక భావించి మరో సమావేశానికి నిరాకరించిందని తెలుస్తోంది

అయితే మెంజీస్ సంఘం లండన్ తిరిగి వెళ్లిపోయేలోగా శనివారంనాడు శ్రీ నాసర్‌ను తప్పకుండా కలుసుకొంటారు

ప్రతిష్టంభన వార్తలను పూర్తిగా నిరాకరించకుండా, మెంజీస్ సంఘ ప్రతినిధి ఒకరు, చర్చల సమయంలో వాతావరణం సామరస్యంగానే ఉన్నదనీ, ఎక్కడా వైషమ్యం మచ్చుకైనా కనబడలేదనీ స్పష్టపరిచారు

నిన్న రోజంతా మెంజీస్ సంఘ సభ్యులు తమలోతాము సంప్రదింపులు సాగిస్తూనే ఉన్నారు.

ఈజిప్టు అధికార వర్గాలవారు ప్రతిపాదన వార్తలను ఖండిస్తున్నారు మెంజీస్ సంఘం పూర్తిగా సమస్యను పరిష్కరించడానికిగాని, తమ పథకానికి ఫలితాన్ని వ్యవధిలోగా ఒప్పుకొంటారా లేదా అని నిష్కర్షగా అడిగి తేల్చివ్యయడానికి కాలేదని వీరు స్పష్టపరుస్తున్నారు.

ముస్కందు రాయబారాలు జరపడానికి వ్రాతపత్రికలో సంప్రదాన సూత్రాలను మాత్రం దర్శించడానికి భద్రారట.

ఏమైనా ఇవాళ ఆస్ట్రేలియా కార్యాలయంలో మెంజీస్ సంఘసభ్యులు సంప్రతింపులు జరిపి, శ్రీ నాసర్‌తో సమాలోచనలను తేదీ నిర్ణయించకుండా ఎంగుకు వాయిదా వేశారో ఎవరూ చెప్పడంలేదు

రాజీకుదిరే అవకాశం ఒకరోజుగా కొనసాగుతున్నాయని ఒక కైరోపత్రిక మాత్రం తెలియపరుస్తోంది

ఈజిప్టు ప్రతిపాదనలు సూచించలేదు

డలెస్ పథకానికి ప్రతిగా శ్రీ నాసర్ ఒక ప్రతిపాదన సూచించారని విదేశ పత్రికలు ప్రచురించిన వార్తలు సరికావని మెంజీస్ సంఘానికి సన్నిహితులైన రాజకీయ వర్గాలవారు చెప్తున్నారు

[సూయజ్ నిర్వహణను ఈజిప్టుకే ఇచ్చి, రవాణా స్వేచ్ఛకోసం విశ్వరాజ్యసమితి సంఘాన్ని నియమించాలని శ్రీ నాసర్ సూచించారని కొన్ని విదేశ పత్రికలు వార్తలు ప్రచురించాయి]

